

# సీఎం అబద్రతా భావంలో ఉన్నారు

సిద్దిపేట పవర్;


అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవిపై అభద్రతాభావంతో పరిపాలన కొనసాగించలేకపోతున్నారని...... పదవి పోతుందనే భయంతోనే ముఖ్యమంత్రి తానే అన్న విషయం కూడా మర్చిపోతున్నారని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు పాల సాయిరాం, ఎడ్ల సోమిరెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎల్లారెడ్డి లు అన్నారు. కల్లాలలో రైతులు అల్లాడుతుంటే అందాల భామల పోటీల వెంట ముఖ్యమంత్రి తిరగడం సిగ్గుచేటు అన్నారు. అధికారంలోకి వచ్చిన అనధికాలంలోనే తీవ్ర ప్రజా వ్యతిరేకత పొందిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది రేవంత్ రెడ్డి ప్రభుత్వమేనన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు, పరశురాం గౌడ్ తో కలిసి వారు మాట్లాడారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా నెరవేర్చలేక పోయిందన్నారు. ఆర్టీసీ లాభాల బాటలో ఉందన్న ముఖ్యమంత్రి.... అటు వెంబడే ఆర్టీసీ ఉద్యోగులకు, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు పెంచుదామంటే అప్పు కూడా పుట్టడం లేదని మాట్లాడటం ఏమిటో తమకు అర్థం కాలేదన్నారు. తరచూ ముఖ్యమంత్రులను మార్చే కాంగ్రెస్ పార్టీపై తనకు నమ్మకం లేకే తను ముఖ్యమంత్రిని అన్న విషయం కూడా రేవంత్ రెడ్డి మర్చిపోతున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలనపై పట్టు రాలేదని, అడ్మినిస్ట్రేషన్ పూర్తిగా ఫెయిల్ అని ఆరోపించారు. రైతుబంధు, రైతు రుణమాఫీ ఇప్పటికి పూర్తి చేయలేకపోయారని.... కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కూడా అంతంత మాత్రమేనని ఆరోపించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనపై దృష్టి సారించి ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిఆరెస్ పార్టీ ప్రజల వెంట ఉండి ప్రభుత్వంతో పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

# మానవత్వం మంట కలిసిపోయింది..

- తండ్రి చనిపోతే అంత్యక్రియలు అడ్డుకున్న ఇంటి యజమాని.
- తండ్రిని కోల్పోయి దుఃఖంలో ఉన్న కుటుంబం.. ఇంట్లోకి రానివ్వని యజమాని.. దిక్కులేక స్మశానంలో కుటుంబం

సిద్దిపేట పవర్:

ఓ షెట్టర్లో సంతోష్, అతని భార్య,10 ఏళ్లలోపు ఇద్దరు కుమార్తెలు, అతని తల్లితో కలిసి బిక్కుబిక్కు మంటూ ఉంటున్నారు..అతని పరిస్థితిని చూసి చలించిన వివిధ ఆర్యవైశ్య సంఘాల సభ్యులు, వాసవి క్లబ్ల ప్రతినిధులు పలువురు సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. దాతల సాయం కోసం ఎదురు చూస్తుంది ప్రపంచం ఓ వైపు శాస్త్రరంగంలో ముందుకు వెళ్తూ ఉంటే..మరో వైపు కొంతమంది చేసే పనులు చూస్తూ ఉంటే అసహ్యం వేస్తుంది..ఆధునిక యుగంలో కూడా ఇంకా మూఢ నమ్మకాలను పాటిస్తూ ఎదుటి వారికి తీవ్ర వేదనను మిగులుస్తున్నారు___ ప్రస్తుత పరిస్థితిల్లో ఉద్యోగ రీత్యా చాలా మంది పట్టణాలకు వలస వస్తున్నారు.. కిరాయి ఇండ్లలో ఉంటున్నారు..అలాంటి వారి ఇబ్బందులు అన్ని ఇన్ని కావు..అద్దె ఇంట్లో ఉంటున్న కుటుంబ సభ్యుల్లో ఎవరైనా చనిపోతే..బతికి ఉన్న వారు నరకం చూస్తున్నారు.. ఎందుకు అంటే అద్దె ఇంట్లో మృతదేహంను ఉంచడానికి యజమానులు ఒప్పుకోవడం లేదు..ఇలాంటి ఘటనే సిద్దిపేట జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది.. వివరాల్లోకి వెళ్తే___ తండ్రి చనిపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కొడుకు కుటుంబానికి చేదు అనుభవం ఎదురైంది___అద్దె ఇంట్లో శవాన్ని ఉంచడానికి..అంత్యక్రియల కార్యక్రమం చేపట్టేందుకు,ఆ ఇంటి యజమాని అనుమతి లభించకపోవడంతో, చివరికి వైకుంఠధామంలో తలదాచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది___ఈ ఘటన చూస్తూ ఉంటే ఇక మీదట పట్టణాల్లో షెల్టర్లు ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఉందని అర్థం అవుతుంది.. కామారెడ్డి జిల్లా ఘనపురం గ్రామానికి చెందిన సంతోష్ అనే వ్యక్తి, బతుకుదెరువు నిమిత్తం తన కుటుంబ సభ్యులతో గత కొన్నాళ్ల కిందట సిద్దిపేటకు వచ్చి ఇక్కడ అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాడు.. ఆయన తండ్రి దత్తయ్య (75) అనారోగ్యంతో బాధపడుతూ ఈనెల 11వ తేదీన మృతి చెందారు..ఈ విషయం ఇంటి యజమానికి తెలియడంతో ఇంటి వద్ద దత్తయ్య మృతదేహాన్ని ఉంచేందుకు నిరాకరించారు___ కాగా తప్పనిసరి పరిస్థితిలో ఈ నెల 12వ తేదీన ఉదయాన్నే కుటుంబ సభ్యులతో సహా వైకుంఠధామంకి బయల్దేరి అక్కడే మధ్యాహ్న సమ యంలో అంత్యక్రియలు పూర్తి చేశారు..తిరిగి సంతోష్ తన కుటుంబ సభ్యులతో తాను అద్దెకి ఉంటున్న ఇంటికి వెళ్దాం అని అనుకున్నా.. యజమాని నుంచి సరైన స్పందన లేక వైకుంఠధామంలోనే తలదాచుకుంటున్నారు. వైకుంఠధామంలో ఉన్న ఓ షెట్టర్లో సంతోష్, అతని భార్య,10 ఏళ్లలోపు ఇద్దరు కుమార్తెలు, అతని తల్లితో కలిసి బిక్కుబిక్కు మంటూ ఉంటున్నారు.. అతని పరిస్థితిని చూసి చలించిన వివిధ ఆర్యవైశ్య సంఘాల సభ్యులు, వాసవి క్లబ్ల ప్రతినిధులు రూ. 51,911 సాయం, 50 కిలోల బియ్యాన్ని వైకుంఠ ధామంలో అందజేశారు..మరో వైపు తనకు తాత్కాలికంగా సదుపాయం కల్పించాలని సంతోష్ విన్నవిస్తున్నారు.






# అనుమతి లేని ఆసుపత్రులను సీజ్ చేయాలి..!

- ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూడాలి
- ఎంపీ రఘునందన్ రావు

దుబ్బాక. సిద్దిపేట పవర్ మే 16 న్యూస్

జిల్లాలో అనుమతి లేని అక్రమంగా నడుస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులను సీజ్ చేయాలని, ప్రభుత్వం కోట్ల రూపాయలు వేచించి అమలు చేస్తున్న పథకాలను పేదలకు అందిలా చూడాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు సూచించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ... దుబ్బాక పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు వెంటనే సర్టిఫికెట్లు అందజేయాలని, డబుల్ బెడ్ రూమ్ వద్ద ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లాలో అనుమతి లేని ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇటీవల ఇంటికో డాక్టర్ తయారైన ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వైద్యాధికారులు కళ్ళు తెరిచి అక్రమంగా నడిపిస్తున్న అనుమతి లేని ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్మను మనుచౌదరి, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, కొమరయ్య, అదనపు కలెక్టర్ గారిమా అగర్వాల్ , ఆర్డీవో జయదేవ్ ఆర్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.





# గజ్వేల్ లో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీలు రోహింగ్యలను గుర్తించి చర్యలు తీసుకోవాలి

**బిజెపి గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్**

**సిద్ది పేట పవర్ గజ్వేల్ టౌన్:** గజ్వేల్ లో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ లు రోహింగ్యలను గుర్తించి చర్యలు తీసుకోవాలనీ బీజేపీ మండల పంజాల అశోక్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల జమ్మూ కాశ్మీర్ పర్యాటక కేంద్రమైన పహల్గన్ లో ఉగ్రవాదుల దాడి లో 26మంది భారతీయులు మృతిచెందిన అనంతరం భారత కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం లో భాగంగా భారత దేశంలో ఉన్న పాకిస్తాన్ రోహింగ్యలు మన దేశం నుండి వెళ్లిపోవాలని కేంద్రం ఆదేశించడం జరిగింది ఆ యొక్క ఉత్తర్వులను ఖచ్చితంగా పాటించాలని అదేవిధంగా గజ్వేల్ మండలం పరిధిలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీలు రోహింగ్యలను గుర్తించి చర్యలు తీసుకోగలరని మండల డిప్యూటీ తహసిల్దార్ భార్గవ్ రెఫరెండం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ఇప్ప స్వామి,రామకంత్, ప్రభాకర్, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్, అరవింద్,రాజు స్వామి గణేష్ శ్రావణ్ రాజు రామస్వామి గణేష్ నర్సింలు మదుసుధన్ తదితరులు పాల్గొన్నారు.

# లైఫ్ క్యూర్ హాస్పిటల్ ప్రారంభం

**సిద్దిపేట పవర్ గజ్వేల్ టౌన్ :** గజ్వేల్ లోనీ పంజాబ్ నేషనల్ బ్యాంకు ఎదురుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన లైఫ్ క్యూర్ హాస్పిటల్ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళిలు హాజరైయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ లైఫ్ క్యూర్ హాస్పిటల్ శివకుమార్, హాస్పిటల్ డాక్టర్స్ కు అభినందనలు తెలిపారు. లైఫ్ క్యూర్ హాస్పిటల్ ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన సేవలు అందించి



మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ఉప్పాల మెట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# మతం , కులం మనుషుల్ని ఏ విధంగా నడిపిస్తున్నాయి...?

మానవ నాగరికత తెలియని
రోజుల్లో నుండి కొన్ని అలవాట్లను
ఆచరిస్తున్నాం అవి
పద్ధతులుగాను తర్వాత
ఆచారంగా మెల్లిగా సంస్కృతిగా
చివరకు మతంగా
రూపుదిద్దుకుంది.
అలాంటి మత స్వేచ్ఛ ఎవరిది వారికి
ఉంటుంది ఉండాలి కూడా
ఎందుకంటే అది వారి వ్యక్తిగత
అభిప్రాయం దాన్ని ఇంటి
గడపవరకే పరిమితం చేస్తూ బైట
భారతీయుడిగా ప్రయాణించాలి.
ఇంకా పోతే కులం అంటే ఏంటి
మన చేసే వృత్తి ఆధారంగా కులం
ఏర్పడిందని పురాణాలూ
ప్రస్థావిస్తున్నాయి. వృత్తిని
దైవంగా భావించి మనిషిని
మనిషిగా గౌరవించాలి
అంతేకాని నేటి రోజుల్లో మతం ,
కులం ఆధారంగా ప్రాధాన్యత
ఇవ్వడాన్ని పెంచిపోషిస్తున్నారు.
ఇలా జరగటం మనకు
తారసపడినపుడు ప్రతీ వ్యక్తి
భాద్యతతో ఖండించాలి.
మనమందరం దేనికోసం జీవిస్తాం
మానవ మనుగడ కోసమే కానీ
మతం కోసమో కులం కోసమో
కాదు కదా...? ఇలా
వ్యవహరించే వారిని
వ్యతిరేకించడం సామాజిక
బాధ్యతగా గుర్తేరగాలి.
అందరి దృష్టిలో మంచిచేసే వాడు
దేవుడు , చెడు చేసేవాడు
దెయ్యంగా చూడటం ఉత్తమం.
దేవుడున్నాడా లేడా అనేది వారి
వారి వ్యక్తిగత అనుభవాలా
ద్వారా చూడాలి.కానీ ప్రస్తుత
పరిణామాలు చూస్తుంటే
ఆస్తికుడిగానో, నాస్తికుడిగానో
ఉండటం కన్నా వాస్తవికుడిగా
ఉండటం మేలని అనిపిస్తోంది.
గ్రామాల్లో చిన్న చిన్న కారణాలకే
సిద్ధిపేటలో గౌడన్నలని
,ముదిరాజ్ లని ఇంకా
జగిత్యాలలో గౌడన్నలని
అణగారిన వర్గాలుగా
చెప్పబడుతున్న దళితులపైన
చెప్పలేనన్ని వివక్షతలు,
బహిష్కరణలు జరుగుతున్నాయి.
హిందువులు అందరు బంధువులు
అంటారు కానీ అన్ని అర్హతలు
ఉన్న పర మతంలో లేదా
కులంలో వారిని ఒకరికి ఒకరు
ఇష్టపడి పెళ్లి చేసుకునే అవకాశం
ఇప్పటికీ
కల్పించలేకపోయాయి.
ఇది ముమ్మాటికీ విచ్చిన్న
సమాజాన్ని సృష్టించే తర్కానాలే
వీటికి మతం, కులం ప్రామాణికం
కాదని తేల్చగలమా...?
చివరగా రహదారుల మధ్యలో ఏ
మతం వారికి అయినా సరే
ప్రార్థనమందిరాలు ఉండరాదు.
ప్రజాప్రయోజనాలే సర్వోన్నతం
ప్రజల సౌలభ్యం కోసం వాటిని
తొలగించాలి.ఇది సుప్రీం కోర్టు
ధర్మశానమే తెలియజేసింది.
కానీ ఏంత వరకు ఆచరణలో
పెట్టగలుగుతున్నామో
ఆత్మవిమర్శ చేసుకునే సందర్భం.

రచన
బాబు మహారాజ్

